

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

ఆదివారం,4 మే 2025

8 పేజీలు


## దరఖాస్తుదారులకు

# జిల్లా కలెక్టర్ ఫోన్

- పిజిఆర్ఎస్ దరఖాస్తులపై నేరుగా క్షేత్రస్థాయిలో పరిశీలన
- అర్జీదారుల సంతృప్తిపై కలెక్టర్ వెట్రిసెల్వి ఆరా



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యలకు నాణ్యమైన పరిష్కారంపై జిల్లాకలెక్టర్ కె.వెట్రిసెల్వి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. ఫిర్యాదు దారులకు సంతృప్తికరమైన పరిష్కారం అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా తమ సమస్యలను తెలియజేసుకున్న దరఖాస్తులలో సమస్యలు పరిష్కారం అయిన ప్రజలకు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి శనివారం సాయంత్రం తానుస్వయంగా ఫోన్‌చేసివారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. నూజివీడు మండలం బొర్వాంచ గ్రామానికిచెందిన గ్రామస్తులు రీసర్వేలో తన భూమి విస్తీర్ణం తగ్గిందని ఒకరు, తనకు పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేయలేదని మరొకరు వినతులు సమర్పించగా,సదరు దరఖాస్తుల ను పరిశీలించిన అధికారులు సమస్యలను పరిష్కరించారు. సదరు పరిష్కార విధానంపై ధరఖాస్తుదారులను జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి నేరుగా ఫోన్ చేసి మీ వద్దకు వచ్చి సమస్యను గురించి తెలుసుకున్నారా.. దరఖాస్తుదారుల పట్ల అధికారులప్రవర్తన,మాటతీరు, తదితర అంశాలను ఫిర్యాదుదారులు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కలిదిండి మండలం కోరుకొల్లు, మండవల్లి మండలం గన్నవరం గ్రామాలకు చెందిన గ్రామస్థులు తమగ్రామాలలో పారిశుధ్యం సక్రమంగా లేదని, చెత్తను తొలగించడం లేదని పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేయగా, అధికారులు వాటిని పరిష్కరించారు.

వీటిపై సదరు దరఖాస్తుదారులకు కలెక్టర్ వెట్రిసెల్వి నేరుగా ఫోన్ చేసి, పరిష్కార విధానం,వారి సంతృప్తిని అడిగి తెలుసుకున్నారు. ఇదే విధంగా పలువురు దరఖాస్తు దారులకు ఫోన్‌చేసి వారి దరఖాస్తుల పరిష్కార విధానంపై సంతృప్తి చెందారా అధికారుల ప్రవర్తన,తదితర అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పిజిఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారంలో అధికారులందరూ తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించాలని, ధరఖాస్తుదారుని కలిసి వారి సమస్యలను తెలుసుకుని అర్హత కలిగిన అంశాలలో నాణ్యమైన రీతిలో సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.

## బాదిత కుటుంబానికి ఎల్ఓసి అందజేసిన మంత్రి పార్థసారధి

- 24 గంటల వ్యవధిలో వైద్యం కోసం రూ.2 లక్షలు మంజూరు



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఏఒక్క పేదవాడు మెరుగైన వైద్యానికి దూరంకాకూడదనీ రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.శనివారం ఆగిరపల్లి గ్రామానికిచెందిన పి.నాగరాజు

- తరువాయి 2లో..

## రైతుల సమస్యలు పరిష్కరించాలి

### వైసిపి నేతల వినతి



**భీమవరం,మేజర్‌న్యూస్ :** వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాద్ రాజు నేతృత్వంలో మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, పివిఎల్ నరసింహారాజు, గుడాల గోపి తదితర నేతలు భీమవరం కలెక్టరేట్‌కు వచ్చి జిల్లా జాయింట్ కలెక్టర్‌ను కలిసి రైతుల సమస్యలపై వినతిపత్రం శనివారం సమర్పించారు. కలెక్టరెట్ ఎదుట రైతులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన

- తరువాయి 2లో..

## మహాదేవపట్నంలో పనిచేస్తూ ఉపాధి కూలి మృతి



**ఉండి,మేజర్ న్యూస్ :** పనిచేస్తూ ఉపాధి కూలి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మహాదేవపట్నం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్ ఒమేగారాజుతెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కాలా సూర్యరావు(79) ఎప్పటిలాగానే ఉపాధిపనులకు వెళ్ళాడు. పనిచేస్తూ ఉండగానే తీవ్రమైన గుండెపోటు అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే ఉపాధి కూలీలు స్థానిక ఆర్ఎంపి డాక్టర్ దగ్గరికి తీసుకువెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించాడు. సూర్యారావు మృతి వార్తను టెక్నికల్ అసిస్టెంట్ ఒమేగా రాజుకు సమాచారం అందించగా హుటా హుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నాడు. సూర్యారావు మృతి వార్తను ద్వా మా పిడికి, మండల పరిషత్ అభివృద్ధి అధికారికి తెలియజేశారు. ప్రభుత్వం నుంచి అందవలసిన అన్ని సౌకర్యాలు బెనిఫిట్స్ లబ్ధి చేకూర్చే విధంగా చేస్తామని హామీ ఇచ్చారు.సూర్యారావు బౌతి గాయానికి ఒమేగా రాజు శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబసభ్యులకు సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## అన్నం,కూరలు,సాంబారు,రసంతో చేపల పెంపకం !





- ప్రజల ఆరోగ్యంతో చెలగాటం
- గాలి,నీరు,భూగర్భ జలాలు కలుషితం

**కైకలూరు,మేజర్‌న్యూస్:** సమాజంలో ప్రతి ఒక్కరు పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకుంటారు. మాంసాహార ప్రియులైతే చికెన్‌మటన్ చేపలపై మక్కువ చూపుతారు. కైకలూరు మండలం గుమ్మళ్ళపాడు గ్రామంలో చేపల చెరువులో మిగిలిపోయి నిల్వఉన్న కూరలు,అన్నం, సాంబారు,రసంవేసి చేపలపెంపకం చేస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. ఇటు ప్రజల ఆరోగ్యం అటు పర్యావరణానికే ప్రమాదాన్ని తీసుకొస్తున్నారు. హైదరాబాదు,భీమవరం నుండి నిల్వ ఉంచిన అన్నం,కూరలు,వ్యర్థాలను టన్నుల కొద్దీ వ్యానుల ద్వారా గుమ్మళ్ళపాడు గ్రామం తీసుకువస్తున్నారు.దీనితో భూగర్భజలాలు కలుషితమై పర్యావరణానికి నష్టం కలిగించేలా ఉంది. నిలవ ఉంచిన వ్యర్థాలను తరలించే క్రమంలో వాయు కాలుష్యం వెదజల్లుతూ వ్యర్థాలను తీసుకెళ్లే వాహనం వెళ్లిన మార్గంలో కనీసం 10-20 నిమిషాల వరకు భరించలేని దుర్గంధం వెదజల్లుతుండటంతో స్థానికులు తీవ్రఇబ్బంది పడుతున్నారు. వ్యర్థాలు తినడం వల్ల చేపలు త్వరగా బరువు పెరగటంతో పాటు మేత ఖర్చు కూడా తగ్గుతుంది.సాధారణంగా చేపలకు ఆహారంగా తవుడు సోయాబీన్ వంటి వాటితో ఉత్పత్తి చేసిన మేతను వాడుతారు.అలాగే ఆరోగ్యంవంతమైన చేపలు ఆహారంతో

- తరువాయి 2లో..

# రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తృతం చేయాలి






– డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు

**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ పి.జి. ఆర్.ఎస్ సమావేశ మందిరంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పశ్చిమగోదావరి జిల్లా శాఖ వార్షిక సర్వసభ్య సమావేశం శనివారం జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ రెడ్ క్రాస్ ఎక్కడ ఉన్నా నిస్వార్ధ సేవా కార్యక్రమాలు చేపడుతుందన్నారు. వరదలు, తుఫాన్లు వంటి విపత్కర సమయాలలో వారు అందించే సేవలు మరువరానివన్నారు. జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జరిగిన సేవా కార్యక్రమాలు, ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాలు గురించి రెడ్ క్రాస్ సిబ్బందిని అభినందించారు. రెడ్ క్రాస్, జిల్లా అధికారులు అందిస్తున్న సేవలకు గుర్తుగా వరుసగా మూడు సంవత్సరాలుగా జిల్లా గోల్డ్ మెడల్ కు ఎంపిక కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో తల సేమియా, ఐ బ్యాంక్ సెంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు త్వరలో ఏర్పడే నూతన కమిటీ ఆధ్వర్యంలో జరగాలని డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు సూచించారు. నూతన కమిటీ ఎంపిక ప్రక్రియను త్వరలో పూర్తి చేయడం జరుగుతుందని డిఆర్ఓ ఈ సందర్భంగా తెలిపారు.సమావేశంలో రెడ్ క్రాస్ పశ్చిమగోదావరి జిల్లా శాఖ చైర్మన్ మంతెన శివరామభద్రిరాజు, రెడ్ క్రాస్ జీవిత కాలసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

– ఐసిడిఎస్ సిడిపిఓ సిహెచ్ ఎస్కే. దుర్గాదేవి




**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** బాల్య వివాహాలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పిఠాపురం ప్రాజెక్టు ఐసిడిఎస్ సిడిపిఓ సిహెచ్ఎస్ కే దుర్గా దేవి పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిణి కె. విజయ కుమారి ఆదేశాల మేరకు పిఠాపురం ఐసిడిఎస్ కార్యాలయం నందు నియోజకవర్గ పరిధిలో ఉన్న గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులకు గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేయడం కోసం సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో సిడిపిఓ దుర్గాదేవి మాట్లాడుతూ బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 ప్రకారం అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండకుండా వివాహం చేసినట్లయితే దాన్ని బాలల్య వివాహంగా పరిగణించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఎవరైతే బాల్య వివాహాన్ని ప్రోత్సహిస్తారో, సహకరిస్తారో, జరిపిస్తారో వారిపై బాల్య వివాహ నిషేధిత చట్టం 2006ప్రకారంరెండు సంవత్సరాల జైలు శిక్ష, రూ 1 లక్ష రూపాయల జరిమా నాతో పాటు గా వారిపై ఫోక్సో చట్టం సెక్షన్ 4 ప్రకారం 10 సంవత్సరాల నుండి 20 సంవత్సరాల వరకు శిక్ష విధించబడుతుందని తెలియ జేశారు. ఈ చట్టాన్ని గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరూ తెలుసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతుందని సమాచారం అందినట్లయితే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, 181, 112 టోల్ ఫ్రీ నంబర్స్ కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని, ఈ సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్య%శీ%గా ఉంచబడతాయని తెలిపారు. గ్రామ స్థాయిలో బాల్య వివాహాల నిరోధక కమిటీ మరియు పర్యవేక్షణ కమిటీలను గ్రామ సర్పంచ్ అధ్యక్షతన ఏర్పాటుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ బి శ్రీనివాస్, జిల్లా బాలల పరిరక్షణ కౌన్సిలర్ బి. దుర్గారాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్, జి ఎం ఎస్ కే లు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల వలన కలిగే దుష్ప్రభావాలపై అవగాహన






**పెదవేగి,మేజర్ న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ శనివారం పెదవేగి మండలం వంగూరు గ్రామంలో అసంఘటిత కార్మికులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా రత్న ప్రసాద్ మాట్లాడుతూ నేటి సమాజంలో బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరి మీద ఉందని, ఈ దురాచారం గ్రామాలలో ఎక్కువగా జరుగుతుందని కావున ప్రజలు బాల్య వివాహాల వలన కలిగే దుష్ప్రభావాలపైన అవగాహన కలిగించి వీటిని నిరోధించడానికి కృషి చేయాలని సూచించారు. అలాగే బాల బాలికలను తప్పనిసరిగా పాఠశాలలకు పంపించాలని ఉన్నత చదువులు అభ్యసించినప్పుడే వారికి ఉన్నతమైన జీవితం ఇచ్చిన వారం అవుతామని కావున తల్లిదండ్రులను ప్రభుత్వాలు ఇచ్చే పథకాలను ఉపయోగించుకుని విద్యార్థులను తప్పనిసరిగా ఉన్నతి చదువులు చదివించాలని సూచించారు.

కార్మికులకు ఎటువంటి సమస్యలు ఎదురైన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 15100కు ఫోన్ చేసి తమ సమస్యలకు పరిష్కారాన్ని తెలుసుకోవచ్చని సూచించారు.కార్యక్రమంలో న్యాయవాది పి రత్నరాజు ప్యానల్‌న్యాయవాదులు పి.వెంకటేశ్వరరావు, జి.వి.భాస్కర్, గ్రామ సర్పంచ్ రూత్ మేరీ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేసిన మంత్రి పార్థసారథి

మొదటిపేజీ తరువాయి

అనారోగ్యంతో బాధపడు తున్నారని వారి మెరుగైన చికిత్స కోసం కొంత ఆర్థికసహాయం కోసం కుటుంబసభ్యులు మంత్రి దృష్టికి తీసుకురాగా కేవలం 24 గంటల్లో శనివారం చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.2లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.అపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్ఎఫ్అండగా నిలుస్తుందని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎల్ఓసిని మంజూరు చేయించిన మంత్రి పార్థసారథికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రైతుల సమస్యలు పరిష్కరించాలి

మొదటిపేజీ తరువాయి

అన్నదాత సుఖీభవ అమలు చేయాలని, రైతు భరోసా,ఉచిత పంట బీమా రద్దు, ధాన్యం కొనుగోలులో దళారీ వ్యవస్థ ప్రోత్సాహం, మద్దతు ధర తగ్గింపు, గోనె సంచుల కొరత తదితర అంశాలపై కోటమి ప్రభుత్వ తీరును తప్పుపట్టారు. అనంతరం, కలెక్టరేట్ రోడ్డులో నిరసనలో ఉన్న ఎంఎల్‌హెచ్‌పి/సిహెచ్ఓ ఉద్యోగులను కలిసి సంఘీభావం తెలిపారు. వారి సమస్యలు మాజీ సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

### అన్నం,కూరలు,సాంబారు,రసంతో చేపల పెంపకం !

మొదటిపేజీ తరువాయి

అందుబాటులోకి వస్తాయి.అదే రైస్.కూరలు సాంబారు రసం,చేపను పెంచేందుకు తక్కువ ఖర్చు అవ్వటం త్వరగా చేపలు బరువు పెరగటంతో వాటిపైనే కొందరు పెంపకం దారులు దృష్టి పెడుతున్నారు.అయితే ఈచేపలను తినేవారు అనేక వ్యాధుల బారిన పడతారనే విషయాన్ని వారు పట్టించుకోవడం లేదు. వ్యర్థాలతో పెంచిన చేపలను తినటం ఆరోగ్యానికి హానికరం కాలేయ, జీర్ణకోశ సమస్యలతో పాటు పేగు పుండు,గ్యాస్ట్రిక్ మలబద్ధకం ఫైల్స్ శర్మ వ్యాధులు వంటివి తలెత్తుతాయని,మహిళలకు నెలసరి, పలు రకాల క్యాన్సర్ సమస్యలు వస్తాయని, వీటిని తిన్న చిన్నారులైతే త్వరగా అనారోగ్యం బారిన పడతారని కొందరు తెలిపారు .పైగా వ్యర్థాలు ఉపయోగించే లేదా నిల్వ చేసే పరిసరాల ప్రాంతాలు పూర్తిగా వైరస్ తో నిండి పర్యావరణానికి ముప్పు కలిగేలా తయారవుతుంది. అక్కడ గాలి కూడా ప్రమాదకరంగా మారుతుందని స్థానికులు ఆందోళన చెందుతు న్నారు.ఈ గాలిని పీల్చే వారు త్వరగా వ్యాధుల బారిన పడే అవకాశం ఉండటంతో దీనిపై ఉన్నతాధికారులు స్పందించి తగుచర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

### గిరిజనుల కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకోని రావాలి

– ఉబ్బా సుస్మిత

**ఎటపాక, మేజర్ న్యూస్ :** గిరిజనుల కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకోని రావాలి అని ఎటపాక జెడ్పిటిసి ఉబ్బా సుస్మిత ప్రభుత్వ కోరారు. షెడ్యూల్ ప్రాంతంలో చేపట్టే నియమకాలకు ప్రత్యేక చట్టం చేసి వాటి ద్వారా నియమకాలు చేపట్టాలని, జీవోలు, మెమోలు కాకుండా ప్రత్యేక చట్టం ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆమె అన్నారు.

5,6 షెడ్యూల్ యొక్క ప్రత్యేకత, ప్రాముఖ్యతను కాపాడవలసిన అవసరం ఉందని, బినామీ, తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాల వలన అసలైన ఆదివాసులకు ఉద్యో గ, ఉపాధి, రాజకీయ రంగాలలో తీవ్ర అన్యాయం జరుగుతుందని, షెడ్యూల్ ప్రాంతంలో చేపట్టే నియమకాలు ప్రత్యేక చట్టం (ఏ పి పి ఎస్ సి,)ఇతర చట్టలకు సవరణ చేసి, నియమాకాలకు ఒక బోర్డు ఏర్పాటు చేసి నియామకాలు చెప్పటి ఆదివాసులకు న్యాయం చేయాలనీ, అంత వరకు ఇచ్చిన నియామకాలను నిలుపుదల చేయాలనీ, ఆదివాసీ లకు లబ్ది చేకూర్చే అంశాలపై ప్రభుత్వం కావాలనే కాలయాపన చేస్తుందని ఆమె పేర్కొన్నారు. 3 జీవో చట్టం కోర్టు పరిధిలో ఉన్నందున గిరిజనుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాన్ని అమలు చేసి గిరిజనులకు పూర్తి న్యాయం చేయాలని, అప్పుడే గిరిజనులకు ఉద్యోగ, ఉపాధి, అవకాశాల్లో రాజకీయ రంగంలో పూర్తి న్యాయం జరుగుతుందని కావునా గిరిజనుల కోసం ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఎటపాక జెడ్పిటిసి ఉబ్బా సుస్మిత కోరారు.

# ఎన్టీఆర్ కీర్తి పురస్కారాలు అందుకున్న పలువురు ప్రముఖులు





**తాడేపల్లిగూడెం/విజయవాడ,మేజర్ న్యూస్ :** నందమూరి తారక రామారావు సినీ వజ్రోత్సవ వేడుకల సందర్భంగా పలు సేవా కార్యక్ర మాలు చేసిన ప్రముఖులకు విజయవాడలోని హెూటల్ ఐలాపురం నందు డాక్టర్ ఎన్టీఆర్ పురస్కారాలు ప్రధానోత్సవం చేశారు. ఫిలాంత్రోపిక్ సొసైటీ ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుక సందర్భంగా ఎన్టీఆర్ కీర్తి పురస్కారం అవనిగడ్డ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ద ప్రసాద్, రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి,పట్టణ మాజీ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్‌కి, మాజీ కౌన్సిలర్, కళామతల్లి ముద్దుబిడ్డ, సంఘసంస్కర్త కొల్లి రమావతికి, ఉంగుటూరు నియోజకవర్గం కైకరం గ్రామానికి చెందిన ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు, సేవ తత్పరుడుగా అనేక సన్మాన సత్కారాలు గ్రహించిన అవార్డు గ్రహీత కోన శ్రీనివాసరావు కు డాక్టర్ ఎన్టీఆర్ కీర్తి పురస్కారం ప్రదానం చేశారు. తెలుగుదేశం పార్టీలో అవిరళాల కృషి చేసి, నిరంతర ప్రజాసేవ నిబద్ధత కలిగిన వ్యక్తిగా గొర్రెల



శ్రీధర్‌కు పురస్కారం లభించింది. కళా రంగంలో విశేష కృషి చేస్తూ ముందుకు సాగుతున్న కొల్లి రమావతికి ఈ అవార్డును ప్రధానం చేశారు. కోట్లాది రూపాయలు కరోనాకాలం ముందు తర్వాత పేదలకు గ్రామానికి అనేక సేవలు చేస్తున్న సేవా తత్పరుడిగా కోన శ్రీనివాసరావుకి ఈ అవార్డును బహుకరించినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఉంగుటూరు నియో జక వర్గాలకు చెందిన ప్రముఖులు శ్రీధర్ మిత్ర బృం దం, కోన శ్రీనివాస అభిమానులు ఈ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, బొలిశెట్టి శ్రీనివాస్,తాడేపల్లిగూడెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వలవల మల్లికార్జునరావు(బాబ్జి) కూటమి నాయకులు ,కార్యకర్తలు పలువురు ప్రముఖులు శ్రీధర్‌ని అభినందించారు. ఈ కార్యక్రమంలో బేతిరెడ్డి ఉదయ వెంకట భాస్కర్ రెడ్డి,బడిగంటి అప్పారావు,చిన్నం చిన్న వెంకటరెడ్డి, కూనిరెడ్డి ప్రసాద్, నల్లమిల్లి ప్రసాద్ రెడ్డి, బొబ్బిలి కోటేశ్వరరావు,చిన్నం పెద్ద వెంకటరెడ్డి, దేశంశెట్టి ఏసు ప్రసాద్ సిరికి యేసుబాబు, సత్తి ఏసురెడ్డి తదితరులు గజమాలతో సత్కరించారు.

# మరణించిన బాలుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే నాయకర్



**మొగల్తూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని కె.పి.పాలెం (నార్త్) గ్రామానికి చెందిన గుబ్బల వారి పాలెంలో నివసించే గూడపాటి బాపనయ్య కుమారుడు గూడపాటి యశ్వంత్ (13)గత మూడు నెలలుగా కిడ్నీలు పని చేయకపోవడం వల్ల విజయవాడలోని ఎన్.ఆర్.ఐ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. సందర్భంలో ఇటీవల మరణించాడు. శనివారంప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ బాధిత కుటుంబాన్ని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. కుటుంబ సభ్యులకుధైర్యం చెప్పి, ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన విప్ నాయకర్,ఎమ్మెల్యే అంజిబాబు





**నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అభివృద్ధి పనులకు భూమి పూజ ప్రారంభోత్సవాలు చేశారు. భీమవరం నియోజకవర్గం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు, (అంజిబాబు) తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజులుపాల్గొనిపనులను ప్రారంభించారు. ఎల్.బి.చెర్ల పంచాయతీలో 16లక్షలతో నిర్మించిన అంగన్వాడీ పాఠశాల భవనం,చిల్లపాలెం,లో10లక్షలతోనిర్మించినకాంక్రీట్ రోడ్డు ప్రారంభిం చారు .కొప్పర్రు గ్రామం వినాయకుని గుడి సమీపంలో 12 లక్షలతో అంగన్వాడీ పాఠశాల భవనం, కొప్పర్రు పంచాయతీ పరిధిలో మూడు ప్రదేశాల్లో కొత్త అంగన్వాడీ భవనాలు 36లక్షలతో నిర్మించారు.పీతలవాని గరువులో 12 లక్షలతో నిర్మించిన అంగన్వాడీ భవనం కొప్పర్రు గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో 40 లక్షలతో నిర్మించిన సిసి రోడ్ల,కొప్పర్రు పి.డబ్ల్యూ.ఎస్ స్కీమ్ దగ్గర జల జీవన్ మిషన్ నిధులు 86 లక్షలతో అభివృద్ధి పనులు బొమ్మిడి నాయకర్,పులపర్తి అంజిబాబు,పొత్తూరి రామరాజులు ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపర్చే దిశగా ముఖ్యమైన పనులు చేపట్టా మన్నారు. ప్రభుత్వ సంకల్పంతో ప్రజల నిత్య జీవితాన్ని మెరుగుపర్చేలా ఈ పనులు చేపట్టడం జరగడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మైలబత్తుల సోనీ, జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, ఆకన చంద్రశేఖర్, పోలిశెట్టి శ్రీనివాస్, వాతాడి ఉమా ,వలవల నాని, ప్రత్తి లక్ష్మీ సంపూర్ణ , రావూరి సురేష్, మైల వసంతరావు, కటకం శెట్టి సంజీవరావు, నిప్పులేటి తారకరామారావు నియోజవర్గ జనసేన,టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో ఉపాధి శ్రామికుల పాత్ర కీలకం

– ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్





**పెదవేగి మేజర్ న్యూస్ :** గ్రామాల అభివృద్ధిలో ఉపాధి కూలీలు పాత్ర ఎంత కీలకమైన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు.పెదవేగి మండలం విజయరాయి వద్ద మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి పనులకు హాజరైన శ్రామికులతో శనివారం ఉదయం చింతమనేని ప్రభాకర్ మమేకం అయ్యారు.నిండు వేసవిలో సైతం శ్రామికులు ఎంతో శ్రద్ధతో ఉపాధి పనులు చేయటం గమనించిన ఎమ్మెల్యే వారి శ్రమను అభినందిస్తూ కాసేపు వారితో ముచ్చటించారు. గ్రామాల్లో ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వం నిర్వహిస్తున్న వాటిలో ఉపాధి శ్రామికుల పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందని అభినందించారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి 50 మంది శ్రామికులకు ఒక మేట్ ను నియమించి, శ్రామికులకు పనుల కేటాయింపు, చెల్లింపుల అంశంలో మరింత సౌకర్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవటం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఉపాధి శ్రామికుల కోసం ప్రత్యేకంగా శీతల పానీ యాలు తెప్పించి స్వయంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ శ్రామికులకు అందచేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు,కార్యకర్తలు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## 4.19మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

– ప.గో. జిల్లా పౌర సరఫరాల మేనేజర్ టి.శివ ప్రసాద్





**యలమంచిలి,మేజర్‌న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లాలో ఇప్పటి వరకు 263 రైతు సేవాకేంద్రాల ద్వారా 44,607 రైతన్నల వద్ద నుంచి రూ. 967.19 కోట్లు విలువైన 4,19,595 మెట్రిక్ టన్నుల దాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జిల్లా సివిల్ సప్లయిస్ మేనేజర్ శివప్రసాద్ తెలిపారు.య లమంచిలి మండలంలోని మేడపాడు,గుం పర్రు గ్రామాల్లో నున్న ధాన్యం,కేంద్రాలను ఆయన పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై రైతులకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు రూ.914.51కోట్లు ధాన్యం నగదును నేరుగా రైతులకు బ్యాంక్ ఖాతాల లోజమ చేసినట్లు తెలిపారు.ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 1,43,05,497 గొనె చంచులను రైతు సేవా కేంద్రాలాద్వారా రైతులకు పంపిణి చేయగా 1,04,89,875గొనె చంచులను ధాన్యం కొనుగోలుకు వినియోగించినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎ.ఓశ్రీదేవి రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంసి చైర్మన్ జుత్తుగ నాగరాజుకి సంపుర్ణ సహకారం







**– నా విజయానికి ఆయన ఎంతో చేశారు : డిప్యూటీ స్పీకర్ రఘురామ**


**ఉండి,మేజర్‌న్యూస్ :** ఉండి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్,ఎఎంసి చైర్మన్ జుత్తుగ నాగరాజు జన్మదినోత్సవ వేడుకలు ఉండి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు అభిమానులు ఆధ్వర్యంలో శనివారం ఉండి వ్యవసాయ మార్కెట్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ స్పీకర్,ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జుత్తుగ నాగరాజుకు పుష్పగుచ్చం అందజేసి శాలువ కప్పి ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పుట్టినరోజు కేకును నాగరాజు చేత కట్ చేయించి రఘురామ కృష్ణంరాజు నాగరాజుకు తినిపించారు. అనంతరం ఒకరికొకరు తినిపించుకుంటూ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ జుత్తుగ నాగరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రఘురామ మాట్లాడుతూ 50వ జన్మదినోత్సవం జరుపుకుంటున్న నాగరాజు ఆయురారోగ్యాలతో ఉండాలని ఇటువంటి పుట్టిన రోజులు మరొక 50 జరుపుకోవాలని తాను మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకుంటున్నట్లు తెలియజేశారు. గత ఎన్నికల్లో నాగరాజు నా వెన్నంటే ఉంటూ నా విజయానికి కృషి చేశారని అత్యధిక మెజార్టీ రావడంలో నాగరాజు పాత్ర మరువలేనిదని అటువంటి వ్యక్తి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు నాగరాజు మునుముందు మరెన్నో పదవులను పొందాలని అందుకు నా సహకారం పూర్తిగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ వేగేశ్న సూర్యనారాయణ రాజు ( కనకరాజు సూరి) ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు మాట్లాడుతూ నాగరాజు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ ఉండి నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని జనసేన శ్రేణులు నా పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తదానం చేయడం అభినందించదగ్గ విషయమని వారు అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన డిప్యూటీ స్పీకర్ ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణంరాజుకు క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ కనకరాజు సూరికు ఉమ్మడి జిల్లాల జనసేన పార్టీ అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావుకు ఎన్డీఏ ఉమ్మడి కూటమి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కొత్తపల్లి నాగరాజు, పారిశ్రామికవేత్త ద్వారంపూడి నారాయణరెడ్డి, ఉండి తాహసిల్దార్ కావడి నాగార్జున, ఎంపీడీవో ఎస్ రవీంద్ర, ఈవో పి ఆర్ డి సుదర్శన్ రెడ్డి, ఆకివీడు సీఐ జగదీశ్వరరావు ఉండి ఎస్సై మహమ్మద్ నసీరుల్లా తదితరుల తోపాటు ఉండి ఏఎంసీ సిబ్బంది అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని జుత్తుగ నాగరాజుకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జనసేన శ్రేణులు ఆకివీడు,పాలకోడేరు, కాళ్ల, ఉండి మండలాల అధ్యక్షులు ఆధ్వర్యంలో ఒక్కో మండలానికి ఒక్కో కేకును చొప్పున జుత్తుగ నాగరాజుతో కట్ చేయించి ఒకరికొకరు తినిపించుకుంటూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# అసిస్టెంట్ ప్రొఫెసర్ అభిషేక్‌కు డాక్టరేట్



**ఉండి,మేజర్ న్యూస్:** పాలకోడేరు మండలం పెన్నాడ గ్రామంలో ఉన్న భీమవరం ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న జి.ఎస్.వి.ఆర్. అభిషేక్ డాక్టరేట్ పొందినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొప్పర్తి సురేష్ తెలిపారు. 'అన్ ఆప్టిమల్ ఫ్యూచర్ సెలక్షన్ బేస్డ్ డీప్ లెర్నింగ్– సి ఎన్ ఎన్ మోడల్స్ ఫర్ చెస్ట్ ఎక్సరే ఇమేజ్ క్లాసిఫికేషన్ 'అనే అంశంపై పరిశోధన చేసినందుకుగాను జైపూర్ లోని నిర్వాణ యూనివర్సిటీ నుండి పీహెచ్డీ పట్టా పొందినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డాక్టరేట్ పొందిన అభిషేక్‌ను కళాశాల యాజమాన్యం,అధ్యాపకులు,విద్యార్థులు అభినందించారు.

# ఒకే వర్గానికేనా అధ్యక్ష పదవి?



## తెలుగుదేశం పార్టీలో అసంతృప్తి నేతల ఆవేదన !

**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఇప్పటివరకు ఒకేసామాజిక వర్గానికి చెందినవారే మండలపార్టీ అధ్యక్షులు ా కొనసాగుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.పార్టీలో కష్టపడి పనిచేసిన ఏ వర్గానికి చెందినవారికి ఇంతవరకు అధ్యక్షునిగా నియమించ ్లేదని పార్టీ క్యాడర్ వాపోతుంది. పార్టీ ఆవిర్భావం నుండి ఇప్పటివరకు ఆయా కేటగిరీలకు చెందినసీనియర్లు చాలామంది ఉన్నారు. అయిన ప్పటికీ మండల అధ్యక్షులను ఒకేసామాజిక వర్గానికి చెందినవారిని ఎన్నుకో వడంపై పార్టీలో కొంత అసంతృప్తి కనిపిస్తోంది. ఇప్పుడు వేరే వర్గానికి చెందిన వారికి అవకాశం ఇవ్వాలని పట్టు పట్టడం తెరమీదకి రావడం ఇప్పుడు చర్చనీయాంశమైంది.పార్టీఆవిర్భావం నుండికష్టపడిపని చేస్తూన్న సీనియర్ నాయకులు ఎంతోమంది ఉన్నారని వారి పేర్లను పరిగణలోకి తీసుకోవాలనిఅభిప్రాయాలు వ్యక్తంచ ేస్తున్నారు. అంతే కాకుండా మండలంలోని అన్ని పంచాయితీ ల్లోని పార్టీ నాయకులు కార్యకర్తల అభిప్రాయాలు కూడా తీసుకోవాలని మాటలు వ్యక్తం అవుతున్నాయి.

నాయకులు ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం వల్ల పార్టీలో అసంతృప్తి ఎక్కువై మనుగడ కష్టమవుతుందని భిన్నఅభిప్రాయాలు పార్టీలోనుండి వ్యక్తం అవుతున్నాయి. రానున్న సంస్థగత ఎన్నికల్లో పార్టీ విజయం సాధించాలంటే పార్టీలో క్షేత్రస్థాయి సైతం కడుపుకు వెళ్లాలి లేకపోతే సంస్థ గత ఎన్నికల్లో విజయం కష్టం అంటూ వాదనలు వినిపిస్తున్నారు. మండల అధ్యక్ష నియామకంలో క్షేత్రస్థాయిలో సలహాలు అభిప్రాయాలు తీసుకోక తప్పదు. లేకుంటే క్షేత్రస్థాయిలోనే పార్టీ పరిస్థితి దిగజారే అవకాశాలు లేకపోలేదనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మండల అధ్యక్షులను నియమించే ముందు పార్టీ అధిష్టానం సరైన నిర్ణయం తీసుకోవాలని మండల పార్టీ నాయకులు కార్యకర్తలు కోరుకుంటున్నారు.

# దేవాలయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

**– రూ.50వేలు విరాళం అందించిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** పాతూరు లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయం నందు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ అర్చకులు, ఆలయ నిర్వాహకులు ఘనంగా స్వాగతించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పునః నిర్వహణ పనులకు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తనవంతుగా రూ 50 వేల నగదును విరాళంగా అందించి, స్వామివారికి పట్టు వస్త్రాలు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాలను పునరుద్ధరించి దైవభక్తిని కనబరచాలని ఆయన అన్నారు. సుమారు 200 సంవత్సరాల పురాతన హిందూ దేవాలయాలలో ఒకటిగా ప్రసిద్ధిగాంచిన పాతూరు లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయం నేడు పునః నిర్మాణానికి నడుం బిగించి ఆర్థిక సహాయం అందిస్తున్న తాడేపల్లిగూడెం దాతలకు, ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరూ హిందూ ధర్మాన్ని పాటిస్తూ దేవుని పట్ల భయ భక్తులతో ఉన్ననాడే ఎటువంటి ప్రకృతి వైపరీత్యాలు తలెత్తకుండాప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని అన్నారు. ఆలయాలలో నిత్యం పూజ పురస్కారాలు జరిగే విధంగా ఆలయ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగంచి రాంబాబు, మైలవరపు గోపాలకృష్ణ, పపోప్పుల కుమార్, హరిజన శ్రీరామచంద్రమూర్తి,జి నాగేంద్ర,దోసనపూడి రమేష్, శ్రీరంగం అంజి, పుల్లా బాబి,పట్నాల రాంపండు,అడబాల నారాయణ మూర్తి,చాపల రమేష్, పై బోయిన వెంకట రామయ్య, పాలూరి వెంకటేశ్వరరావు, దాట్ల జగన్నాథ రాజు,గట్టెం నాని,అడ్డగర్ల సురేష్, గుండుమోగుల సురేష్, పద్మప్రియ, మలపాక చిట్టి, ముఖేష్, తదితరులు పాల్గొన్నారు.

## పిఎం మోడీని కలిసిన బిజెపి నేత పివిఆర్



**అమరావతి/నరసాపురం, మేజర్‌న్యూస్ :** అమరావతి పునర్నిర్మాణం కార్యక్రమా నికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం విచ్చేశారు. గన్నవరం విమానాశ్రయంలో పశ్చిమగోదావరి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి పులపర్తి వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా ప్రధానిని కలిశారు.

## మేడపాడు, ఆర్య పేట గ్రామాలలో కిషోర్ వికాస్ కార్యాక్రమం



**యలమంచిలి, మేజర్ న్యూస్:** మే 2 నుంచి జూన్ 10 వరకు జరగనున్న కిషోర్ వికాస్ ప్రోగ్రాంను మండలంలోని మేడపాడులో ఎంపీటీసీ దేగల సూర్యప్రభ,ఆర్య పేటగ్రామ సర్పంచ్ మేడిది జ్ఞానమణి ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అంగన్వాడి సూపర్వైజర్ హసీనా మాట్లాడుతూ కిషోర్ బాలికలు అందరికీ 11 నుంచి 15 సంవత్సరాలు ఉన్న కిషోర్ బాలికల కు సమ్మర్ స్పెషల్ క్యాంపు ట్రైనింగ్ క్లాసు నిర్వహించి పోషణ అవసరాలు, కిషోర్ బాలికల సమస్యల గురించి, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి ,పిల్లల సంరక్షణ ,కిషోర్ బాలికలు ఎటువంటి పోషకాలు ఉన్న పదార్థాలు తీసుకోవాలో అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లక్ష్మీ నరసమ్మ,ఆశా వర్కర్ నర్సమ్మ,అంగన్వాడీ టీచర్స్ శాంతి కుమారి, అనూష తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**- హాజరయ్యే అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్**

**- 5 పరీక్షా కేంద్రాల్లో హాజరు కానున్న 1200 మంది అభ్యర్థులు**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఈనెల 4వ తేదీ ఆదివారం నీట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. శనివారం నీట్ పరీక్షా కేంద్రమైన ఏలూరు లోని కస్తూరిభా మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల, కోటదిబ్బ లోని పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాలలో అభ్యర్థుల ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లను పరిశీలనచేసి సంబంధిత అధికారులకు తగిన సూచనలు, సలహాలు అందజేశారు. ఈనెల 4వ తేదీ నిర్వహించే నీట్ పరీక్షకు 1200 మంది విద్యార్థులు హాజరవుతున్న నేపద్యంలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పరీక్ష మే 4వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుంచి 5.00 గంటల వరకు జరుగుతుందన్నారు. ఉదయం 11 గంటల నుంచి విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారని పేర్కొన్నారు. పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రానికి ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు (సెల్ ఫోన్, స్మార్ట్ వాచ్, బ్లూటూత్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు) వాడకం పూర్తిగా నిషిద్ధమన్నారు. దివ్యాంగ విద్యార్థులకు పరీక్షా కేంద్రంలో వీల్ చైర్లు, సహాయకులను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రం పరిధిలో సెక్షన్-163బి సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు అనవసర వస్తువులు తీసుకురావద్దని సూచించారు. అడ్మిట్ కార్డు తప్ప ఇతర ఎలాంటి వస్తువులను కేంద్రాల్లోకి అనుమతించరాదన్నారు.వీరి వెంట తహశీల్దార్లు వి. శేషగిరి, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

పరీక్షా కేంద్రాల వివరాలు. ప్రభుత్వం జూనియర్ కళాశాల, కోటదిబ్బ,సబ్‌జైల్ ఎదురుగా, ఏలూరు-1 (సీటింగ్ -240) కస్తూరిభా మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల, కోటదిబ్బ, ఏలూరు-1 (సీటింగ్-360)సుబ్బమ్మదేవి మున్సిపల్ హైస్కూల్, ఆర్.ఆర్.పేట, ఏలూరు-2 (సీటింగ్-240) కేంద్రీయ విద్యాలయ, గోపన్నపాలెం, దెందులూరు మండలం (సీటింగ్ - 240) ప్రభుత్వం ఉన్నత పాఠశాల, గోపన్న పాలెం, దెందులూరు మండలం, (సీటింగ్-120)

# వేసవి తరగతులతో విద్యార్థులకు విజ్ఞానం

**నరసాపురం,మేజర్‌న్యూస్ :** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ద్వారా వేసవి విజ్ఞానతరగతులు నిర్వహిస్తున్నారు. స్థానిక ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో సోమవారం నుండి ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యార్థులకునిర్వహించబడు చున్నవి. కథలు చెప్పుట, పుస్తక పఠనం,చిత్రలేఖనం,పుస్తక సమీక్ష ,స్పోకెన్ ఇంగ్లీష్, చదవడం మాకిష్టం, పప్పెట్ మేకింగ్, చెస్ క్యారమ్స్, క్విజ్ ,జీకే, డాన్స్, క్రాఫ్ట్ యోగ కమ్యూనికేషన్స్ స్కిల్స్ తదితర విజ్ఞాన సంబంధమైన తరగతులు నిర్వహించబడుచున్నవి.

నిపుణత గల రిసోర్స్ పర్సన్స్, రిటైర్డ్ ఉద్యోగులు,విద్యార్థులు తల్లిదండ్రులుసహకరించి,విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ఈవేసవిజ్ఞాన తరగతులకు పంపించడంద్వారా విజ్ఞాన వంతులు అవుతారని ఉన్నతమైన విలువలతో కూడిన జ్ఞానాభివృద్ధి పొందుతారని గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కే జే ఎల్ ఎస్ కుమారి తెలిపారు. విజ్ఞాన శిక్షణ తరగతులలో ప్రతివారం నేర్చుకున్న అంశాలపై పోటీలు నిర్వహిస్తామని, ఈ సాంస్కృతి కార్యక్రమాలకు, పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహు మతులు ప్రధానం కొరకు స్వచ్ఛంద సంస్థలు, లైన్స్ క్లబ్ రోటరీ క్లబ్ వనిత



క్లబ్ దాతలు సహకరించి ఈ శిక్షణ తరగతులు విజయవంతం చేయ గలరని గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ప్రెసిడెంట్ పండ నాగేంద్రత్రినాథ్ ,గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కేజే ఎస్ ఎల్ కుమారి కోరారు.

# ముగిసిన ఐసిఆర్ఎఐసి 2 ఐటి - 2025 సదస్సు



ఆగిరిపల్లి,మేజర్ న్యూస్: మండల పరిధి గోపాలపురంలో గల ఎన్ఆర్ఐ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ,కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో శనివారం రీసెంట్ అడ్వాన్స్‌మెంట్స్ ఇన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కంప్యూటేషనల్ ఇంటెలిజెన్స్ అండ్ ఇన్‌క్లూజివ్ టెక్నాలజీస్ పై రెండవ అంతర్జాతీయ సదస్సు విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ప్రపంచవ్యాప్తంగా 122 ప్రఖ్యాత సంస్థల నుండి ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎన్ఆర్ఐఐటీ ప్రిన్సిపల్ డా.సి. నాగ భాస్కర్ఎ ఐ ప్రాముఖ్యతను వివరిస్తూ, ఎఐ ఆధారిత డయగ్నస్టిక్ టూల్స్ గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవల విస్తరణకు ఎలా సహకరిస్తున్నాయో ఉదాహరణతో వివరించారు.డా. జి.సాంబశివ రావు, అకడెమిక్స్ డైరెక్టర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎఐ ఎలా సామాజిక సేవలలోకి అంతర్భాగంగా మారిందో వివరించి, ఫలితాల ఆధారిత పరిశోధన అవసరాన్ని స్పష్టం చేశారు.కళాశాల చైర్మన్ డా.ఆర్. వెంకట్ రావు మాట్లాడుతూ డా. ఏ.పి.జే. అబ్దుల్ కలామ్ యొక్క జ్ఞానాన్ని సూచించారు. అతిథిగా విచ్చేసిన ఆర్ వి ఆర్ అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాల డా.ఎం.వి.పి. చంద్ర శేఖరరావు ఇన్‌క్లూజివ్ టెక్నాలజీస్ గురించి మాట్లాడుతూ పేదలు ,దివ్యాంగుల కోసం సహాయపడే ఎఐ ఆధారిత ఉపకరణాలు వంటివి ఎటువంటి భవిష్యత్తును నిరూపిస్తున్నాయో వివరించారు.డా. వి. రామచంద్రన్(వి వి ఐ టి యూనివర్సిటీ, నంబూరు గౌరవ అతిథి) డిజిటల్ ఫ్యూచర్ పై తన అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రసంగాల అనంతరం ఉత్తమ పరిశోధన పత్రాలకు మొదటి, రెండవ బహుమతులు అందజేయబడ్డాయి. తదుపరి మూడు సమాంతర సాంకేతిక సెషన్లలో పేపర్ ప్రెజెంటేషన్లు నిర్వహించబడ్డాయి.

## ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి : సీఐ



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని నూజివీడు రూరల్ సిఐ కె రామకృష్ణ ద్విచక్ర వాహనదారులకు సూచించారు. శనివారం ఆగిరిపల్లి పరిధిలో విస్తృతమైన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు పలు ముఖ్యమైన సూచనలు సూచిస్తూ,రోడ్డు భద్రతకు ప్రాధాన్యత ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయం నుండి రక్షణ పొందవచ్చని తెలిపారు.ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటిం చాలని, అతివేగంగా వాహనాలు నడపరాదని హితవు పలికారు. వేగం వద్దు - ప్రాణం ముద్దు అనే నినాదాన్ని గుర్తుంచుకోవాలని ఆయన కోరారు.ప్రమాదం జరిగిన తర్వాత బాధపడే కంటే ముందు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో మేలని ఆయన అన్నారు. విజిబుల్ పోలీసింగ్ సందర్భంగా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న మైనర్ లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు.మైనర్ల కు వాహనాలు ఇవ్వడం వల్ల కలిగే నష్టాలను వారికి వివరించారు.ఈ విజిబుల్ పోలీసింగ్ ,అవగాహన కార్యక్రమం ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడానికి , నేరాలను నివారించడానికి దోహదం చేస్తుందని అన్నారు.ద్విచక్ర వాహనాలు నడిపే సమయాలలో మీ కుటుంబ సభ్యులు మీపై ఆధారపడి ఉన్నారని విషయాన్ని గుర్తుంచుకోవాలని, సురక్షితమై నటువంటి ప్రయాణాన్ని చేసి,సురక్షితముగా గమ్యస్థానాలకు చేరాలని వాహనదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శుభ శేఖర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 5 నుండి మొబైల్ ఆధార్ క్యాంపులు

**ఇరగవరం మేజర్ న్యూస్ :** మండలంలో మొబైల్ ఆధార్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ. శ్రీనివాస్ చెప్పారు.ఆధార్ నమోదు ఆధార్ దరఖాస్తు చేసుకోవచ్చునని చెప్పారు.5వ తేదీనుండి 8వ తేదివరకు, 12వ తేదీనుండి 15వ తేదివరకు 8రోజులు జరుగుతాయని చెప్పారు. రాపాక, గోటేరు,అర్జునుడిపాలెం గ్రామాలు 5వ తేదీన,సూరం పూడి, రేలంగి, కంతేరు గ్రామాలు 12నుండి 15వరకు జరుగుతాయని చెప్పారు.ఈ క్యాంపులు సంబంధిత అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహిస్తారని చెప్పారు. అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు.

## కిషోర వికాస్ కార్యక్రమం పై అవగాహన సదస్సు



**పాలకోడేరు,మేజర్ స్యూస్:** పాలకోడేరు మండలం మోగల్లు అంగన్వాడి కేంద్రంలో శనివారం ఐసిడిఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో కిషోర వికాస్ కార్యక్రమం పై తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పంచాయతీ కార్యదర్శి కె.సుజాత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ముఖ్యంగా మహిళలు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే అనారోగ్యాలు సంభవించకుండా ఉంటాయని,అంతేకాకుండా గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని, పిల్లల పట్ల అత్యంత శ్రద్ధ వహించి వారికి మంచి పోషకాహారం అందించి వారి శారీరక,మానసిక ఎదుగుదలకు తోడ్పాటు అందించాలన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లిపూడి కృష్ణకుమారి, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ముందు మండుటెండలో బైఠాయించిన అన్నదాతలు







**– ధాన్యం కొనుగోళ్లు నిలిపివేతపై కౌలు రైతుల ధర్నా**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు నిలిపివేయడంపై ఏలూరు కలెక్టరేట్ ముందు మండుటెండలో బైఠాయించి, మా ధాన్యం ప్రభుత్వం కొనాలంటూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్య ంలో శనివారం అన్నదాతలు' ధర్నా" నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ కార్యాలయం ముందు రైతులు, కౌలు రైతులు ఆందోళన చేపట్టారు. ధాన్యం కొనుగోలు టార్గెట్స్ పెంచి మా ధాన్యం కొనుగోలు చేయాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు లక్ష్యం పూర్తి అయ్యిందని,రబీ ధాన్యం కొనుగోళ్లు నిలిపివేయడం దారుణమని విమర్శించారు. రైతు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం టార్గెట్స్ పేరుతో రైతులను ఇబ్బందులు గురి చేయడం తగదన్నారు. జిల్లాలో సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అంచనా కాగా ఇందులో 2 లక్షల 20 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు లక్ష్యం గా నిర్దేశించి ఆ మేరకే కొనుగోలు చేసి లక్ష్యం పూర్తయిందనే పేరుతో మిగిలిన ధాన్యం కొనుగోలు చేయకపోవడం అన్యాయమన్నారు. ఏలూరు, వెంకటాపురం రైతు సేవ కేంద్రం వద్ద లారీ, ట్రాక్టర్ లోకి లోడ్ చేసిన ధాన్యం కొనుగోలు నిలిచిపోవడంతో కౌలు రైతు బైరెడ్డి లక్ష్మణరావుకు కిరాయిలు పెరిగి లబోదిబోమంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలో ఏలూరు మండలంతో పాటు దెందులూరు, భీమడోలు, ఉంగుటూరు తదితరు మండలాల్లో ఇదే పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం టార్గెట్స్ పెంచే వరకు ధాన్యం కొనుగోలు చేయలేమని జిల్లా పౌర సరఫరాల సంస్థ అధికారులు చేతులెత్తేయడంతో అన్నదాతలు దిక్కు తోచని స్థితిలో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ పి.శివరామ మూర్తికి రైతు సంఘం నాయకులు,కౌలు రైతులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాధిత ధాన్యం రైతులు బైరెడ్డి లక్ష్మణరావు, బోనగిరి కనకరాజు,తిరుమల శెట్టి జగదీశ్వరరావు,ఆకిరి నాగరాజు, తోట వెంకట సత్యనారాయణ, తిరుమల శెట్టి లీలా మాధవరావు, బాలాజీ,పలువురు రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా,ప్రోత్సహించినా క్రిమినల్ చర్యలు

**– స్కానింగ్ సెంటర్లలో నిఘాతో పాటు అవగాహన సదస్సులు**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా, ప్రోత్సహించినా చట్టరీత్యా నేరమని అటువంటి స్కానింగ్ సెంటర్లను సీజ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ఆర్.మాలిని హెచ్చరించారు. స్థానిక జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యా లయ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఛాంబర్లో పిసి అండ్ పియన్ డిటి యాక్టు –1994 అమలుపై ఏర్పాటైనా జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ఆర్.మా లిని అధ్యక్షతన వైద్యాధికారులు, కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లా డుతూ సమాజంలో స్త్రీ,పురుషులు ఇరువురు సమానమేనని, నిజానికి పురుషుడి కంటే స్త్రీ ఏ విషయంలోను తక్కువ కాదన్నారు. అందుకే ఈనాడు అన్నిరంగాల్లోనూ స్త్రీలు మగవారితో సమానంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రవేటు 115 స్కానింగు సెంటర్లలో ఎప్పటికప్పుడు అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి పూర్తిస్థాయిలో నివేదికలను అందించాలని అన్నారు. ఎక్కడైనా లింగనిర్ధారణ పరీక్షలు జరుగుతున్నాయని సమాచారం అందించాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. అటువంటి స్కానింగు సెంటర్ల పై అధికారుల బృందంతో వెళ్ళి విచారణ చేసి,రుజువైతే ఆయా స్కానింగు సెంటర్లను సీజ్ చేసి,జరిమానా వేసి జైలు శిక్ష విదింస్తామని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ఆర్.మాలిని అన్నారు. ఈ సమావేశంలో డెమో ఇంచార్జి డా.కె.ప్రదీప్తి, వైద్యాధికారులు డా.ఏ.దీపక్ కుమార్, డా.కె.భాను శైలజ, పిపి కె.సీతా రామారావు, న్యాయవాది వడ్డి సత్యరవి, హెల్త్ ఎడ్యుకేటరు యన్.విజయకుమార్, డిప్యూటీ డెమో డి.నాగ రత్నం, తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ఉపయోగాలపై ద్విచక్ర వాహనదారులకు అవగాహన





ఏలూరు,మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై ఏలూరు రూరల్ ఎస్సై దుర్గ ప్రసాద్ ఆశ్రం హాస్పిటల్ హై వే వద్ద ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ఉపయోగాలు గురించి అవగాహనను నిర్వహించారు. పట్టణములో మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించి మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబండిన మైనర్లకు ట్రాఫిక్ సీఐ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ ను నిర్వహించారు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు నాయకత్వంలో మైనర్స్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించబడింది. ఈ డ్రైవ్ లో నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడుపుతున్న పలువురు మైనర్స్ ను గుర్తించి, వారి తల్లిదండ్రులతో పాటు వారిని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ నిర్వహించబడింది. కౌన్సిలింగ్ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మైనర్ వయస్సులో వాహనాలు నడపడం వల్ల వచ్చే ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మైనర్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరమని, ఇటువంటి చర్యలు తమ భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని తల్లిదండ్రులకు వివరించారు. మరిన్ని ప్రమాదాలు నివారించేందుకు, యువతలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాలపై ఈ తరహా స్పెషల్ డ్రైవ్‌ను నిరంతరం నిర్వహించనున్నట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు తెలిపారు. ఆశ్రమ హాస్పిటల్ వద్ద ఏలూరు రూరల్ ఎస్సై దుర్గాప్రసాద్ వాహనదారులతో మాట్లాడుతూ ఏదైనా ప్రమాద సమయంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ప్రాణ రక్షణగా ఉంటుందని తెలిపారు.

## ఉద్యోగులు మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు యోగ దోహదం

**– జేసి టి.రాహుల్ కుమార్ రెడ్డి**





**భీమవరం,మేజర్ న్యూస్ :** భీమవరం కాస్మోపాలిటీ క్లబ్ ఆడిటోరి యంలో ఈషా ఫౌండేషన్, భీమవరం వారి ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ ఉద్యోగులకు యోగ, ప్రాణాయం, మెడిటేషన్ పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉద్యోగులు ఎంతో ఒత్తిడికి గురి అవుతుంటారని, ఒత్తిడి నుండి ఉపశమనం పొందేందుకు యోగా చక్కటి మార్గం అన్నారు. ఆరోగ్యవంతమైన ఆహారం స్వీకరించలేకపోవడం, సరైన వ్యాయామం లేకపోవడం, ఒత్తిడిని కలిగి ఉండటంతో షుగరు, బిపి, తదితర వ్యాధులతో ఎక్కువ మంది ఇబ్బంది పడుతున్నారని, వీటిని జయించాలంటే తేలికగా ఇంటి వద్దనే యోగా అభ్యసనం చేస్తే అన్నింటికీ పరిష్కారం లభిస్తుందన్నారు. హైదరాబాద్ కి చెందిన ఏషాంగ్ రవి చంద్రారెడ్డి ఉద్యోగులను ఉద్దేశించి యోగా వల్ల లభించే ప్రయోజనాల గురించి తెలియజేస్తూ, నేడు ప్రభుత్వ అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో అధిక ఒత్తిడికి వల్ల అనేక శారీరక,మానసిక అనారోగ్యానికి గురవుతున్నారని, అందువల్ల ప్రతి ఒక్కరు కొంత సమయాన్ని యోగ, మెడిటేషనకు కేటాయిస్తే శారీరిక, మానసిక ఆరోగ్యంతో, సంతోషంతో జీవితం కొనసాగించవచ్చు అన్నారు. ఈ సందర్భంగా వివిధ యోగాసనాలు వేసే విధానాలను, ప్రాణాయం,నాడి శుద్ధి ప్రక్రియ విధానాలను డిజిటల్ స్క్రీన్ ద్వారా తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు, డీఈవో ఈ నారాయణ, డిపిఓ బి అరుణశ్రీ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, భీమవరం మున్సిపల్ కమిషనర్ కే.రామచంద్రారెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు,వివిధ శాఖల ఉద్యోగులు, భీమవరం ఇషా కోఆర్డినేటర్,గైనకాలజిస్ట్ డాక్టర్ డి.విజయ, ఇషా వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సాయిబాబా మందిర 14వ వార్షికోత్సవ వేడుకలు



**భీమవరం,మేజర్‌న్యూస్ :** హౌసింగ్ బోర్డ్ కాలనీలోని వెంకట సాయిబాబా మందిరంలో 14వ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. శనివారం ఉదయం ఆలయ నిర్మాణకర్త, చైర్మన్ మల్లినీడి తిరుమలరావు (బాబి), టీడీపీ రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి, వసంత విజయలక్ష్మి దంపతులు,సాయి సేవకులు, భక్తులు కలిసి 108 అష్టోత్తర కలశాలతో గోక్షీరము, సుగంధ ద్రవ్యాలు, పంచ్ఛ రసాలతో సాయిబాబా విగ్రహానికి అభిషేకం నిర్వహించారు. అనంతరం సాయిమూల మంత్రాక్షరా లతో రుద్ర, చండీ, గణపతి, సుదర్శన, నరసింహ, దత్త గాయత్రి హెూమాలు వైభవంగా నిర్వహించబడ్డాయి. సాయంత్రం నవగ్రహ సహిత వెంకట సాయినాధునికి విశేష పూజా కార్యక్రమం గంధం వెంకటేశ్వరరావు-ధనలక్ష్మి, నయ నాల శెట్టి కామేశ్వరరావు-సీతాకుమారి, ఏడిద త్రిమూర్తులు-శేషువ రాహేలక్ష్మి,గుడాల తేజాదుర్గాప్రసంత్- వెంకట సూర్యస్వాతి దంపతులచే నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు నారాయణ శేషాచార్యులు, మల్లినీడి సుధాకర్, సాయి సేవకులు నేతృత్వంలో నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దర్శనంతోపాటు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# నేడు జరిగే నీట్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ,అధికారులు





**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఈ నెల 4వ తేదీ ఆదివారం జరిగే నీట్ పరీక్షలు నిర్వహించే కేంద్రాల ను జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, ఆర్ డి ఓ అచ్యుత్ అంబరీష్ , జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ ఎన్ సూర్యచంద్రరావు , పరీక్ష కేంద్రాలను తనిఖీలు నిర్వహించారు.పరీక్ష కేంద్రాలలో అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అక్కడ ఏర్పాటు చేసినటు వంటి ఏర్పాట్లను పరిశీలన చేసి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఏలూరులో ఏర్పాటు చేసిన 05 కేంద్రాలు కేంద్రీయ విద్యాలయ, ప్రభుత్వం పక్కన హై స్కూల్, గోపన్నపాలెం, దెందులూరు ( మండలం) (సీటింగ్ - 240),ప్రభుత్వం జూనియర్ కళాశాల, కోటదిబ్బ, సబ్‌జైల్ ఎదురుగా, ఏలూరు-1 (సీటింగ్ -240)ని పరిశీలించారు. కస్తూరిబీ మునిసిపల్ కార్ప్. బాలికల ఉన్నత పాఠశాల, కోటదిబ్బ, ఏలూరు-1 (సీటింగ్-360),(సుబ్బమ్మదేవి) మున్సిపల్ కార్పోరేషన్ హైస్కూల్, ఆర్ ఆర్ పేట, ఏలూరు-2 (సీటింగ్-240),ప్రభుత్వం ఉన్నత పాఠశాల, గోపన్న పాలెం, దెందులూరు ( మండలం) (సీటింగ్-145).పరీక్షా కేంద్రాలను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు వెళ్లేటప్పుడు ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొనకుండా సమర్థవంతమైన ట్రాఫిక్ కంట్రోల్ ప్లాన్ అమలు చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, భద్రతా చర్యలు మరింత కఠినంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు (సెల్ ఫోన్, స్మార్ట్ వాచ్, బ్లూటూత్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు) వాడకాన్ని పూర్తిగా నిషేధించారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు అనవసర వస్తువులు తీసుకురావద్దని సూచించారు. అలాంటి వస్తువులను కేంద్రాల్లోకి అనుమతించకుండా పోలీసు సిబ్బంది గట్టి తనిఖీలు నిర్వహించనున్నారు. పరీక్షా కేంద్రాల వివరాలను అభ్యర్థులు సులభంగా తెలుసుకునేలా సహాయ కేంద్రాలు,సమాచార సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇతర శాఖలతో సమన్వయంగా పని చేస్తూ పరీక్షల నిర్వహణ సజావుగా కొనసాగేలా సహకార భావంతో పనిచేయాలని అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు.ఏలూరు జిల్లా పోలీసు శాఖ తరపున, నీట్-2025 పరీక్షలో పాల్గొనే అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ, భద్రతా నియమాలు పాటిస్తూ ప్రశాంతంగా పరీక్ష రాయాలని జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ విజ్ఞప్తి చేశారు.జిల్లా ఉన్నత అధికారులతో పాటుగా ఏలూరు డిఎస్పి డి శ్రావణ్ కుమార్,వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, టూ టౌన్ ఇన్స్పెక్టర్ అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుద్యోగులను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**- యువత పోరాటాలకు సిద్ధం కావాలి : ఏఐవైఎఫ్**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏలూరు జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ స్ఫూర్తి భవనం నందు జిల్లా కో కన్వీనర్ పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది రాజు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం దాదాపు 12 సంవత్సరాలు పైబడి అధికారంలో ఉన్నారు, అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని యువతకు మాట ఇచ్చి ఆ మాటను గాలికి వదిలేసారని మండిపడ్డారు, దేశంలో యువతకు ఇచ్చిన మాటను గాలికి వదిలేసి తన మిత్రులైన అంబానీ అదానిలకు ఈ దేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ ప్రైవేట్ కార్పొరేట్ ఆస్తులన్నీ కట్టబెడుతున్నారని మండిపడ్డారు, జిల్లా కన్వీనింగ్ కమిటీ మెంబెర్ కురెళ్ల వరప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం జనసేన బిజెపి ప్రభుత్వం ఎన్నికల సమయంలో యువతకు అనేక హామీలు ఇచ్చి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 38వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మాట ఇచ్చి ఎనిమిది నెలలు గడుస్తా ఉన్నా దాని ఊసు ఎత్తలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఐవైఎఫ్ నాయకులు భజంత్రీ శ్రీనివాస్ పార్టీ సభ్యులు కడుపు కన్నయ్య పి కిషోర్ ఏఐఎస్ఎఫ్ నాయకులు క్రాంతి పి చందు పవన్ సురేష్ వంశీ శంకర్ పాల్గొన్నారు.

# 20న ఉపాధి హామీ పనులు బంద్ చేయాలి





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఉపాది హామీ చట్టానికి కేంద్ర బడ్జెట్‌లో నిధులు పెంచాలి, పనిదినాలు పెంచాలి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా విస్తృత సమావేశం స్థాని& అన్నే వెంకటేశ్వరరావు భవనంలో సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.జీవరత్నం అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ మనకు పిడికెడు మెతుకులు పెడ్తోన్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలని పాలకవర్గాలు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. పోరాడి సాధించుకున్న ఈ పథకాన్ని తిరిగి పోరాడి రక్షించుకోవాలని జిల్లా విస్తృత సమావేశంలో పిలుపునిచ్చారు. ఇందుకు మే 20న ఒక రోజు దేశ,వ్యాప్తంగా ఉపాధి హామీ పనులు బంద్ చేయాలనీ, మండల కేంద్రాలు, గ్రామ సచివాలయాల వద్ద నిరసన ప్రదర్శనలు, ధర్నాలు చేయాలనీ ఈ సమావేశంలో నిర్ణయించాలని తెలిపారు. ఒక ప్రక్క వ్యవసాయపు పనులు క్రమేపి తగ్గిపోతున్నాయని, రెక్కల కష్టమే ఆధారంగా జీవిస్తున్న పేదలకు వంద రోజుల ఉపాధి పనులే దిక్కౌతున్నాయన్నారు. ఈసమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఏ.రవి,తామా ముత్యాలమ్మ, జీ.వెంకట్రావు, జిల్లా సహాయ కార్యదర్శి కారం నాగ దుర్గ, సీనియర్ నాయకులు సత్కోటేశ్వరరావు, జిల్లా నాయకులు సాయి కృష్ణ,చలపతి, ప్రభాకర్, సీత రాజశేఖర్,హోలీ మేరీ తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ కమిషనర్‌కు 20న జరిగే దేశవ్యాప్త సమ్మె నోటీసు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఈనెల 20వ తేదీన దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సార్వత్రిక సమ్మెలో ఏలూరు కార్పొరేషన్‌లో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్, కాంట్రాక్ట్, ఎన్.ఎం.ఆర్ లను రెగ్యులర్ చేయాలని కోరుతూ పాల్గొంటున్నారని ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఏ. అప్పలరాజు తెలిపారు. మంగళవారం సమ్మెకు సంబంధించిన నోటీసును ఏలూరు నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ చంద్రయ్యకు ఏఐటియుసి అనుబంధ ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు అందజేశారు. అవుట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగ సిబ్బందికి కనీస వేతనం నెలకు 35000 రూపాయలు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరుతూ ఈ సమ్మె జరుగుతుందని ఆయన తెలిపారు. సమ్మె నోటీసు ఇచ్చిన సందర్భంలో అడిషనల్ కమిషనర్‌ను కలిసిన వారిలో యూనియన్ సహాయ కార్యదర్శి డి వెంకటేశ్వరరావు కోశాధికారి బి నారాయణరావు పాల్గొన్నారు.

## రాబోయే కాలంలో ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్,డెటా ఎనలిస్టలలో ఉద్యోగాలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక సర్ సి.ఆర్.రెడ్డి పి.జి. కళాశాలను మైక్రోసాఫ్ట్‌లో ప్రిన్సిపాల్ ఇంజినీరింగ్ మేనేజరుగా అమెరికాలో పనిచేస్తున్న నల్లాని చక్రవర్తుల రాజేష్ కుమార్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పి.జి.కళాశాల కరస్పాండెంట్ కానాల శ్రీనివాస రావు మాట్లాడుతూ సర్ సి.ఆర్.రెడ్డి కళాశాలల్లో యం.బి.ఏ.,యం.సి.ఏ. చదువుతున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలను కల్పించాలని కోరగా దానికి రాజేష్ కుమార్ సానుకూలంగా స్పందించి, రాబోయే కాలంలో ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్, డెటా ఎనలిస్ట్ లలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వాటిని విద్యార్థులు అందిపుచ్చుకోవాలని సూచించి, చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు రాబోయే జూన్,జూలై నెలలో క్యాంపస్ ప్లేస్మెంట్స్ నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. సందర్భంగా పి.జి.కళాశాల కరస్పాండెంట్ కానాల శ్రీనివాస రావు,పి.జి. డైరెక్టర్ డాక్టర్ వి.ఆర్.యస్. బాబు యలమర్తి, యం.బి.ఏ. ఆచార్యులు డాక్టర్ తేర రాజేష్, స్ఫూర్తి యన్.జి.ఓ. మోహిద్దిన్ భాష,జిల్లా ఉపాధి కార్యాలయ సిబ్బంది జి.ప్రవీణ్ కుమార్, తదితరులు నల్లాని చక్రవర్తుల రాజేష్ కుమార్ ను సన్మానించారు.

## చిన్న వెంకన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** చిన్న వెంకన్న క్షేత్రం శనివారం ఉదయం గోవింద నామస్మరణలతో మార్మోగింది. రాష్ట్ర నలు మూలల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు మొక్కుబడులు తీర్చుకున్నారు. స్వామివారికి వైశాఖమాసం ప్రీతికరమైన రోజు శనివారం కావడం తో భక్తులు ఆలయానికి పోటెత్తారు. వైశాఖమాసం శ్రీ విష్ణుమూర్తికి పూజలు నిర్వహిస్తే తమ కుటుంబాలలో ఎంతో మేలు జరుగుతుందని భక్తులకు నమ్మకం వేకువ జామున నుండి ఆలయ విభాగాలు అన్ని భక్తులతో కిటకిటలాడాయి.

కేశఖండనశాల క్యూలైన్లు,అనివేటి మండపం,తూర్పు రాజగోపాల ప్రాంతం,జంటగోపురాలు ప్రసాదం టికెట్ కౌంటర్లు భక్తులతో నిండాయి.క్యూలైన్లో కూలర్లును ఏర్పాటుచేసి మంచి నీటి సౌకర్యాన్ని అందించారు.భక్తులకు అసౌకర్యం కలగకుండా దేవస్థానం అధికారులు పర్యవేక్షణ చేశారు.

# నాణ్యతతో,సకాలంలో సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధి పనులు





**– రూ.5.73 కోట్లతో 52 వసతి గృహాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లాలో రూ. 5.73 కోట్లతో చేపట్టిన సోషల్ వెల్ఫేల్ హాస్టల్స్ అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో హాస్టల్స్ అభివృద్ధి పనుల పురోగతిపై సోషల్ వెల్ఫేర్ అధికారులు, పంచాయితీరాజ్, సమగ్రశిక్ష, ఆర్ అండ్ బి , పబ్లిక్ హెల్త్, ఎపిఇడబ్ల్యూఐడిసి ఇంజనీర్లతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని హాస్టల్స్‌లో విద్యార్థులకు మంచి వసతి సౌకర్యాలు కల్పించాలన్నారు. అన్ని హాస్టల్స్‌లో రన్నింగ్ వాటర్, టాయిలెట్లు, బాత్ రూమ్స్‌లకు తలుపులతో మరమ్మతు పనులు పూర్తిచే యాలన్నారు. వేసవి సెలవులు అనంతరం హాస్టల్స్ తెరిచేనాటికి పురోగతిలో ఉన్న పనులన్నీ పూర్తిచేయాలన్నారు. సంబంధిత పనులు విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా ఉండాలని,సంబంధిత సంక్షేమ హాస్టల్స్ అధికారులు పనుల నాణ్యతను పరిశీలించాలన్నారు. శిథిలా వస్థలోవున్నట్లు గుర్తించిన 8 సంక్షేమ హాస్టల్స్ విషయంలో భవనాలు తొలగించడం, నూతన హాస్టల్స్ నిర్మాణానికి ప్రతిపాధనలు సిద్దంచేసి సమర్పించాలన్నారు. ఇంకా హాస్టల్స్‌లో చేపట్టవలసిన అత్యవసర పనులను గుర్తించి అంచనాలతో జాబితాను సమర్పిస్తే తదుపరి చర్యలు తీసుకుం టామని కలెక్టర్ చెప్పారు. సమావేశంలో సోషల్ వెల్ఫేర్ ఇన్‌చార్జి జాయింట్ డైరెక్టర్ ఎం. ముక్కంటి, పంచాయితీరాజ్, సమగ్రశిక్ష, ఆర్ అండ్ బి , పబ్లిక్ హెల్త్, ఎపిఇడబ్ల్యూఐడిసి ఇంజనీర్లు, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి : జేసి ధాత్రిరెడ్డి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లాలో ధరల నియంత్రణ కొరకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించు కోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో జెసి పి.ధాత్రిరెడ్డి అధ్యక్షతన ధరల నియంత్రణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యవసర వస్తువులు, కూరగాయల ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. హెూల్ సేల్,రిటైల్ రంగంలో ధరలను విశ్లేషించాల్సిన అవసరం ఉందన్నారు. వినియోగదారులకు కూరగారయలు, నిత్యవసరాల ధరలు అందుబాటులో ఉండేలా పర్యవేక్షించాలని అధికారులకు స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా పౌర సరపరాల శాఖ అధికారి వై. ప్రతాప్ రెడ్డి,జిల్లా ఉద్యనవాన శాఖ అధికారి ఎస్. రామ్మోహన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హబీబ్ భాషా, జిల్లా వ్యవసాయ వాణిజ్య, మార్కెటింగ్ అధికారి వి. మహేంద్రనాద్, జిల్లా డిప్యూటీ కంట్రోలర్ (లీగల్ మెట్రాలజీ) అధికారి బి.వి. హరిప్రసాద్, ఎపిఎంఐపి ప్రాజెక్టు డైరెక్టర్ రవికుమార్, జిల్లా లోని రైతు బజారులోని ఎస్టేట్ అధికారులు, రైతులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# పట్టిసీమ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి పెరిగిన భక్తుల తాకిడి





**పోలవరం,మేజర్ న్యూస్ :** పట్టిసీమ శ్రీదేవి భూదేవి సమేత సుదర్శన కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయానికి శనివారం భక్తుల తాకిడి ఎక్కువయింది. పోలవరం. తాళ్ళపూడి, గోపాలపురం మండలాల నుండి మహిళా భక్తులు కాలినడకన ఆలయానికి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ నిర్వహకులు భక్తులకు పులిహెూర, చక్కెర పొంగలి ప్రసాదాలు, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.సుమారు 3వేలమందికి పైగాభక్తులుస్వామివారిని దర్శించుకునిపూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు గోత్రనామాలతో పూజలు, విష్ణు సహస్ర నామార్చన కార్యక్రమాలు నిర్వహించారు.ఈసందర్భంగా ఆలయ అర్చకులు శంకరమంచి వెంకట్రామ శర్మ మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీ నుండి 9వతేదీ వరకూ స్వామి వారికి త్రియాహ్నిక కళ్యాణ మహెూత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 7వ తేదీ బుధవారం ఉదయం 5:30 గంటలకు సుప్రభాత సేవ,మంగళ స్నాన కార్యక్రమాలు 8 గంటలకు సామూహిక విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం,మహాన్యాశపూర్వక పంచ సూక్తములు,పంచామృత,ఫలరస,సుగంధద్రవ్యఅభిషేకాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనం తరం శ్రీ వేంకటేశ్వర సహస్ర నామ తులసి పూజ, నీరాజన మంత్రపుష్పములు తీర్థ ప్రసాద వితరణ, నారాయణ హెూమం జరుగుతాయని తెలిపారు.సాయంత్రం 6 గంటల నుండి విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, అంకురారోపణ, ధ్వజారోహణం, బలిహరణ, స్వామి వారి పంచ హారతులు తీర్థ ప్రసాద వితరణ నిర్వహిస్తామన్నారు. 8వ తేదీ ఉదయం 5.30 గంటలకుసుప్రభాత సేవ నారాయణ హెూమం,ఉదయం 8 గంటల నుండి స్వామివారికి అమ్మవార్లకు దివ్య కళ్యాణ మహెూత్సవం ఉదయం 11 గంటల నుండి అఖండ అన్న సమారాధన కార్యక్రమం సాయంత్రం 5 గుటల నుండి పాతపట్టిసీమ గ్రామంలో బాణా సంచాతో రదం ఊరేగింపు అనంతరం బలి హరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. 9వ తేదీ ఉదయం 8గంటల నుండి స్వామి వారి గోదావరి చక్రస్నానం నారాయణ హెూమం,బలిహరణ సాయంత్రం6.30కి గోదావరిలో తెప్పోత్సవం అనంతరం స్వామి వారికి అమ్మవారికి పుష్పాలంకరణతో పవళింపు సేవ కార్యక్రమం జరుగుతాయన్నారు. 9 శనివారాల నోముల భక్తులు గోత్ర నామ అభిషేకాలు పూజల కోసం ఆలయంలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. పాతపోలవరం. బోడిగూడెం వేంకటేశ్వరస్వామి ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టిసీమ శివక్షేత్రం ఫెర్రీ రేవులో హుకుంపేట జమిందారు సత్రంలో పోలవరం ఎస్ఐ పవన్ కుమార్ తన కుమారుడు సాయిపల్లవ రామరాజ్ రుద్రాన్స్ కి వేద పండితులు అర్చక బ్రాహ్మణుల ఆధ్వర్యంలో సుకుటంబ సమేతంగా ఉపనయన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా అర్చకులు ర్యాలి చంద్రశేఖర్ మాట్లాడుతూ నూతనగూడెం శ్రీ దత్త వేంకటేశ్వరస్వామి కళ్యాణ మహెూత్సవములు ఈ నెల నాలుగోతేదీ ఆదివారం ను ండి నిర్వహించనున్నట్లు భక్తులు ఈ కార్యక్రమాల్లో విధిగా పాల్గొనాలని కోరారు.

# బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీలు ఐకమత్యంతో రాజ్యాధికారం సాధించాలి






**ఏలూరు,మేజర్‌న్యూస్ :** కొత్త రోడ్లో గల నవసమాజ్ సొసైటీ కార్యాలయంలో దళిత బహుజన నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఫారెస్ట్ బోర్డు డైరెక్టర్ పల్లెం ప్రసాద్ మాట్లాడుతూ అందరం కలిసి ఐక్యంగా ఉండి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు నవసమాజ్ సొసైటీ చైర్మన్ నేతల రమేష్ బాబు మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలు మాహాత్మా పూలే డాక్టర్ బీఆర్అంబేద్కర్ ఆలోచన విధానంతో రాజ్యాధికారం సాధించే దిశగా అడుగులు వేయాలని కోరారు అఖిల భారత తపాల ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘ పూర్వ స్టేట్ సర్కిల్ సెక్రటరీ జాతీయ ఉపాధ్యక్షుడు దాసరి నాగేంద్ర కుమార్ పుట్టినరోజు సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించి కేక్ కట్ చేయించి వేడుక నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది చిక్కా భీమేశ్వర రావు పోలిమెట్ల దేవకాంతారావు మేడిశెట్టి గిరిబాబు కొత్తల పూర్ణ మల్లికార్జున్ దాసి వెంకటేశ్వర్లు కండవల్లి స్వామిదాసు కర్రి వేణుగోపాల రావు కంచర్ల విజయ్ శేఖర్ బుస్సా తిరుమల రావు బయ్యారపు వెంకటరమణ అడారి సత్యన్నారాయణ పోలిమెట్ల మోజేస్ మాకారపురాజు ఉమా మహేశ్వరరావు,భూపతి అప్పారావు,తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ యాంత్రీకరణకు ప్రభుత్వం ప్రాధాన్యత ..

**– రైతులకు 55 వ్యవసాయ పరికరాలు అందించిన ఎమ్మెల్యే అంజిబాబు**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** వ్యవసాయం అధునాతన సాంకేతిక పద్ధతులను అనుసరించేందుకు రైతులకు యాంత్రీకరణ పరికరాలను అందచేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీచైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు)అన్నారు. భీమవరం మార్కెట్ యార్డ్‌లో 55 వ్యవసాయ యంత్ర పరికరాలను శనివారం ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ప్రభుత్వం యంత్ర పరికరాలపై సబ్సిడీలు అందిస్తుందని, రైతులు ఈసబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వ్యవసాయంలో రైతులకు యంత్ర పరికరాలు ఎంతగానో ఉపయోగ పడతాయని, వ్యవసాయ యాంత్రీకరణకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. వ్యవసాయానికి ఉపయోగపడే ట్రాక్టర్లు, పవర్ స్ప్రేయర్లు, టార్పాలిన్లు వంటి యంత్ర పరికరాలకు ప్రభుత్వం రాయితీపై అందిస్తుందన్నారు. భీమవరం మండలంలో 33 పరికరాలు, వీరవాసరం మండలంలో 22 పరిసరాలు మొత్తం రూ.27లక్షల70వేల రాయితీతో 55వ్యవసాయ యంత్ర పరికరాలను అందిస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు,జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమల్ల చంద్రశేఖర్, జనసేన పార్టీ ప్రచార కమిటీ జాయింట్ సెక్రెటరీ బండిరమేష్ కుమార్,భీమవరం, వీరవాసరం కుటమి నాయకులు కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.